# 18th meeting of Russia-India-China (RIC) Foreign Ministers

November 25, 2021

## రష్యా-భారత్-చైనా (ఆర్ఐసీ) విదేశాంగ మంత్రుల 18వ సమావేశం

నవంబర్ 25, 2021

రష్యన్ ఫెడరేషన్, రిపబ్లిక్ ఆఫ్ ఇండియా అలాగే పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా విదేశాంగ మంత్రుల 18వ సమావేశం 2021 నవంబర్ 26న డిజిటల్ వీడియో కాన్ఫరెన్స్ పద్ధతిలో జరగనుంది. దీనికి విదేశీ వ్యవహారాల మంత్రి డా. ఎస్. జైశంకర్ అధ్యక్షత వహించనున్నారు.

ప్రాధాన్యత కలిగిన వివిధ ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడంతో సహా ఆర్ఐసీ త్రైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసే విషయాన్ని విదేశాంగ మంత్రులు చర్చించే అవకాశం ఉంది.

2020 సెప్టెంబర్‌లో మాస్కోలో జరిగిన గత ఆర్ఐసీ విదేశాంగ మంత్రుల సమావేశం అనంతరం భారత్ ఆర్ఐసీ అధ్యక్ష బాధ్యతలను చేపట్టింది. తాజా సమావేశం అనంతరం, విదేశీ వ్యవహారాల మంత్రి తదుపరి ఏడాదికి గాను ఆర్ఐసీ అధ్యక్ష బాధ్యతలను పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా విదేశాంగ మంత్రికి అప్పగించనున్నారు.

**న్యూఢిల్లీ**

**నవంబర్ 25, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.